# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది..

### పుష్కరగాట్ల దగ్గరకు చేరుకున్న వరద నీరు.. అప్రమత్తంగా చేసిన పోలీసులు



బీచుపల్లి కృష్ణనది వద్ద విధులు నిర్వహిస్తున్న ఇటిక్యాల ఎస్సై

**ఇటిక్యాల జులై 29 ప్రభాతవార్త:** జురాల ప్రాజెక్టు నుండి 41 గేట్లు ఎత్తి దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు వరద నీరు విడుదల చేయ డంతో బీచుపల్లి వద్ద కృష్ణనది ఉధృతంగా ప్రవహిస్తుంది. శివాల యం పక్కన ఉన్న పుష్కర ఘాట్ల దగ్గరకు వరద నీరు వచ్చి చేరు తుండడంతో పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులను పర్యాటకులను ఇటిక్యాల ఎస్ఐ వెంకటేశ్ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను సిద్దంగా ఉంచి అప్ర మత్తం చేశారు. అలాగే నదిలోకి ఎవరిని వెళ్లకుండా పోలీసులు, గజ ఈతగాళ్లు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. పుష్కర ఘాట్ల దగ్గర ఎప్పటిక ప్పుడు అప్రమత్తంగా ఉంటూ నది తీర గ్రామాల ప్రజలను ప్రభుత్వం చేస్తున్నారు. అలాగే మత్స్యకారులు అదిలోకి చేపల వేటకు వెళ్లవద్ద ని సూచిస్తున్నారు. కృష్ణనదిలో వరద నీరు తగ్గే వరకు ప్రజలు భక్తులు పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని ఇటిక్యాల ఎస్ఐ వెంకటేశ్ కోరారు.



బీచుపల్లి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్నా కృష్ణనది

## నేడు రైతు రుణమాఫీ

# 2వ విడత విడుదల...

**- కలెక్టరేట్‌లో రుణమాఫీ లబ్దిదారులతో సమావేశం...**

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 29 ప్రభాతవార్త:** రైతు రుణమాఫీ 2వ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటల 45 నిముషాలకు విడుదల చేస్తుందని నాగర్క ర్నూల్ జిల్లా కలెక్టర్ బదావ త్ సంతోష్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 30న ఉదయం 11.45 గంటలకు నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల సమక్షంలో 2వ విడత రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రైతులకు రూ.1.50లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామన్నారు. 2వ విడత రుణమాఫీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, సహకార శాఖ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో రుణమాఫీ లబ్దిదారులు, రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ ఓ ప్రకటనలో తెలిపారు.



జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



# కృష్ణమ్మ పరవళ్లు..

**జూరాల 42 గేట్ల ద్వారా దిగువకు**

**2,99,762 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదు**

**ఆల్మట్టి ప్రాజెక్టు నుండి మూడు లక్షల**

**క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో నమోదు**



కృష్ణ పరివాహక ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చుతుండడంతో ప్రాజెక్టులు నిండు కుండల్లా మారాయి. అటు కర్ణాటకలోని ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులతో పాటు, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు జలకళ సంతరించున్నది. ఆల్మట్టి డ్యాం నుంచి సోమవారం సాయంత్రం 6 గం.ల వరకు సమాచారం మేరకు మూడు లక్షల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదు కాగా అదేస్థాయిలో అధికారులు నీటిని దిగువకు విడుదల చేశారు. జూరాల డ్యాంకు మూడు లక్షల 5 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు కాగా 42 గేట్ల ద్వారా 299762 క్యూసెక్కులన్నింటిని దిగువకు విడుదల చేశారు. జూరాలలో ప్రస్తుతం 7.933 టీఎంసిల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. జూరాల నుంచి నెట్టెంపాడు లిఫ్ట్‌కు 750 క్యూసెక్కులు, భీమా లిఫ్ట్‌నకు 1300, కోయిల్‌సాగర్‌కు 315, ఎడమ కాలువకు 820, కుడి కాలువకు 658, బీమా లిఫ్ట్‌కు 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

*– మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 29 ప్రభాతవార్త*

## డయల్ 100కు

# తక్షణమే స్పందించాలి

**ప్రమాదాల నివారణకు కృషి చేయాలి**

**24/7గస్తీ నిర్వహించాలి**

**మహబూబ్‌నగర్‌లో వాహనాలను తనిఖీ చేసిన ఎస్పీ**



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్పీ జానకి ధరావత్, పోలీస్ అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 29 ప్రభాతవార్త :** డయల్ 100 కాల్స్‌కి తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని మహబూబ్‌నగర్ ఎస్పీ డి. జానకి అన్నారు. జిల్లా పోలీస్ కవాతు మైదానంలో జిల్లాలోని బ్లుకోట్, పెట్రోకార్ల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని వివరాలు తెలుసుకున్నారు. ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులందరు విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా

– మిగతా4లో..

# మున్సిపల్ చైర్మన్ విస్తృత పర్యటన

**పని అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

**ఎదిర గ్రామంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న చైర్మన్ ఆనంద్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 29 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సోమవారం విస్తృతంగా పర్యటించారు. వార్డుల్లో పారిశుద్ధ్య డ్రైనేజీ సమస్యలపై మున్సిపల్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. వార్డు విజిటింగ్‌లో భాగంగా శేషాద్రినగర్ పర్యటించారు. 17వ వార్డు, ఎర్రవల్లి, పిల్లలమర్రి తండాలో హైమాస్ట్ లైట్లు చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జంగమ్మ, పాపారాయుడు, మేఘ్యనాయక్, వెంకటేష్‌నాయక్, పల్లె రాఘవ, రవి పాల్గొన్నారు.



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న చైర్మన్ ఆనంద్‌గౌడ్

**ఎదిర బోనాల ఉత్సవాల్లో...**

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఎదిరలో సోమవారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బోనాలను ప్రత్యేకగా అలంకరించి అమ్మవారికి సమర్పించి గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులతో కలిసి చైర్మన్ ఆనంద్‌గౌడ్ అమ్మవారికి బోనం సమర్పించారు. ఏడాది వర్షాలు

– మిగతా4లో..

## నేటి నుంచి రెండో

# విడత రుణమాఫీ..

**లక్షన్నరలోపు రుణాలు మాఫీ**

**సమీక్షలో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రబోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 29 ప్రభాతవార్త :** రైతుపంట రుణమాఫీలో భాగంగా రెండవ విడత రుణమాఫీ కార్యక్రమాన్ని ఈనెల 30న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర శాసనసభ నుండి ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావుతో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా సహకార అధికారిణి, ఎల్‌డిఎం, వ్యవసాయశాఖ సహా సంచాలకులు, వ్యవసాయ శాఖ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించి జిల్లాలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో, మండలంలో విసి యూనిట్ ఉన్న రైతు వేదికల్లో రెండవ విడత రుణమాఫీ కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందులో భాగంగా లక్ష 50 వేల రూపాయలలోపు బ్యాంక్ రుణాలున్న రైతులకు రుణమాఫీ అవుతుందని ఆమె తెలిపారు. హైద్రాబాద్‌లో నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్రంలోని అందరూ మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తదితరులు హాజరవుతారని తెలిపారు. అదే సమయంలో మహబూబ్‌నగర్ జిల్లాలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో, మండలంలో మధ్యాహ్నం 12 గం.లకు రెండవ విడత రుణమాఫీ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి బ్యాంకర్లు, ఎంపిక చేసిన రైతులు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సంబంధించి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే కార్యక్రమానికి ప్రతి మండలం నుండి ఎంపిక చేసిన రైతులను కలెక్టరేట్‌కు హాజరయ్యేందుకు వ్యవసాయ శాఖ అధికారులు రవాణా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదే విధంగా మండలంలో విసి ద్వారా రెండవ విడత రైతు రుణమాఫీ కార్యక్రమం ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్యాంకర్‌లకు కూడా సమాచారం అందించాలని ఆమె తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా సహకార అధికారిణి పద్మ, ఎల్‌డిఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# భూత్పూర్ ఎంపిపి ఎవరో..?

- **సర్పంచి,ఎంపిటీసీ, జెడ్పీటీసీ పదవుల కోసం పోటీ..**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టు సాధించేందుకు ఆయా పార్టీల కసరత్తు..**
- **స్థానికంలో పూర్వ వైభవాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ ఆరాటం..**
- **అసెంబ్లీ స్ఫూర్తినే కొనసాగించాలనే తపనలో కాంగ్రెస్..**
- **కొన్ని స్థానాలైన దక్కించుకోవాలనే ఆరాటంలో బీజేపీ..**



**భూత్పూర్,జూలై 29,ప్రభాతవార్త :** సర్పంచులు,ఎంపీటీసీల పద వీకాలం ముగిసిన నేపథ్యంలో సర్పంచులు,ఎంపిటీసీలు తమ పద వులకు రాజీనామాలు చేశారు.గత నెలలో ఎంపిపిల పదవీకాలం ముగియడం,ప్రభుత్వాలు మారడం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం వంటి తాజా పరిమాణాలతో ఈ సారి భూత్పూర్ ఎంపి పి పదవికి కాంగ్రెస్ నేతల మధ్య గట్టి పోటే ఏర్పడింది.ఎంపిపి స్థానంలో కోసం అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు,ముగ్గురు పోటీ పడుతున్నారు. భూత్పూర్ ఎంపిపి స్థానానికి అధికార కాంగ్రె స్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు కేసిరెడ్డి నివాస్‌రెడ్డి,హరియా నాయక్, లిక్కి నవీన్‌గౌడ్, ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి ప్రధానంగా పోటీ పడుతున్న ట్లు తెలుస్తోంది.అయితే విశ్వసనీయ సమాచారం ప్రకారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని జిల్లా పరిషత్తుకు పం పిస్తే మాత్రం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,మాజీ సర్పంచి హరి యా నాయక్.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఇద్దరిలో ఎవరో ఒకరిని కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించి ఎమ్మెల్యే జీఎంఆర్ ఒకే చేసే అవ కాశాలున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ముగిసినందున ఆయా పార్టీలు ప్రస్తుతం స్థానికంపై గురి పెడుతున్నాయి. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలలో అధిక స్థానా లాశించి భంగపడ్డ పార్టీలు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో తమ సత్తాను చాటేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. ఎన్ని కల్లో మెజార్టీ స్థానాలు గెలిచి అధికారం చేపట్టిన పార్టీలు అదే ఊపుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అదే జోరును కొనసాగిం చేందుకు వ్యూహరచన చేస్తున్నాయి. మరో మూణ్ణాల్నెళ్లలో రాష్ట్రం లో సర్పంచి,ఎంపిటీసీ,జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యం లో ఎన్నికలను ఎదుర్కొ నేందుకు ఆయా పార్టీలు సన్నద్ధమౌతు న్నాయి.ఏడ్నెళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో ప్రజలముందుకొచ్చి 119అసెంబ్లీ స్థానాలకు గాను 53శాతంతో 64 స్థానాలు గెలిచి రాష్ట్రంలో అధికార పీఠాన్ని దక్కించుకుంది.పార్టీ అధ్యక్షునిగా కొనసాగిన ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణకు కొత్త సీఎంగా గడిచిన ఎనిమిది నెలల నుంచి కొనసా గుతున్నారు. ఇదే ఊపుతో అధికార పార్టీ కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే జోరును కొన సాగించి స్థానికంలో కూడా వీలైనన్ని సర్పంచులు,ఎంపిటీసీ,జెడ్పీటీసీ స్థానాలు గెలిచి స్థానిక సంస్థలలో పట్టును సాధించాలని ఆశిస్తోందని చెప్పక తప్పదు.ఇక రెండు పర్యాయాలు సీఎంగా తెలంగాణలో అధికారం చేపట్టిన తెలంగాణ ఉద్యమనేత మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎ స్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ముందుకు నడిపి తమ పార్టీ బీఆర్ఎస్‌కు పూర్వ వైభవాన్ని తెచ్చేం దుకు మాజీ సీఎం కేసీఆర్, పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్,పార్టీ సీనియర్ నేత,మా జీ మంత్రి హరీశ్‌రావుతోపాటు మాజీ ఎమ్మెల్యేలు,మాజీ ఎంపీలు, మాజీ మంత్రులు తమ వంతు కృషి చేస్తున్నారు. ప్రస్తుతం స్థానిక సంస్థలలో సర్పంచులు, ఎంపీటీసీలు,జెడ్పీటీసీలు, ఎంపిపీలు,జెడ్పీ చైర్మన్లు.మున్సిపల్ చైర్మన్లు అధికశాతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే ఉన్నారని చెప్పవచ్చు. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో ఆశించి న స్థానాలు దక్కక భంగపాటుకు లోనైన బీఆర్ఎస్ పోయిన పరు వును దక్కించు కోవాలని స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాలు గెలి చి గ్రామపంచాయతీలు,మండల, జిల్లా పరిషత్తులతో పాటు ము న్సిపాలిటీలలో తమ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించుకుని ఆయా సంస్థ లలో అధికారాన్ని చేపట్టి తమ ప్రాభవాన్ని నిలుపుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.బీజేపీ కూడా స్థానిక సంస్థల ఎన్ని కల్లో తమ పార్టీ నుంచి అభ్యర్థుల్ని నిలిపి వీలైనన్ని సర్పం చులు, ఎంపీటీసీలు,జెడ్పీటీసీ పదవులు

– మిగతా4లో..

## ఎదిర బోనాల

# ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 29 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పురపాలిక పరిధిలోని ఎదిరలో నిర్వహించిన బోనాల పండుగలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికులతో కలిసి కొద్ది సమయం డప్పుకొట్టారు. స్థానిక నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. మహిళలు బోనాలను ప్రత్యేక ఆకర్షణతో తయారు చేసి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అమ్మవారిని వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని వేడుకున్నారు.





బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## ఎంబి హై స్కూల్లో ప్లాటినం జుబ్లీ ఉత్సవాలు

**గద్వాల ,జులై 29 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఉన్న ఎంబి హై స్కూల్లో ప్లాటినం జుబ్లీ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఎంబి ఉన్నత ఏడేడ్ పాఠశాల ప్రారంభమై 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ ప్రకాష్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల సహకారంతో సోమవారం ప్లాటినం జుబ్లీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.




ఈ కార్యక్రమానికి ఎంబి హెచ్ ఎస్ చైర్మన్ రోనాల్డ్ కూతురు మార్గరెట్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వపు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థి విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎంబిహెచ్ఎస్ లో చదివిన విద్యార్థి విద్యార్థిని లు వివిధ హోదాలో ఉన్నత స్థాయిలో ఉన్నారని, ఈ రోజు ఒకరినొకరు కలుసుకొని మాచామంతి చేసుకున్నారని పాఠశాల పూర్వ అధ్యాపకుడు వరప్రసాద్ రావు అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్, జోసెఫ్, సామ్యూల్, రాములు, పద్మ పూర్వ విద్యార్థి విద్యార్థినులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కరపత్రం విడుదల

**కోయిల్‌కొండ,జులై 29 ప్రభాతవార్త :** టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కరపత్రాన్ని జిల్లా టీఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పారుపల్లి వెంకటయ్య ఆవిష్కరించారు. సోమవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో ఆయన మండల టిఎమ్మార్పీఎస్ నేతలతో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశమై ఛలో ఢిల్లీ కరపత్రాన్ని విడుదల చేశారు.



వచ్చే నెల ఆగస్టు 6,7 తేదీల లో హలో మాదిగ ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన అన్నారు. ఏబిసిడి వర్గీకరణ పరిష్కారం కోసం ఛలో ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేపట్టడం జరుగుతుందన్నారు. ఢిల్లీలో టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలకు టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటిక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు శిరసునుల్ల బాలరాజు మాదిగ తదితర నేతలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలం నుంచి టీఎమ్మార్పీఎస్ నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దింటి రాజు, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు గువ్వకురుమయ్య, ప్రధాన కార్యదర్శి నందు టైలర్ వడన్న, నియోజకవర్గ కార్యదర్శి నర్సింలు, మండల నేతలు ముచ్చింతల మైబు, గజ్జల హరీష్, రాజేష్, వెంకటేష్, బాలస్వామి, చెన్నయ్య, హనుమంతు, రవి, వింజమూరు రాములు, ఎల్లారెడ్డిపల్లి చెన్నయ్య, పెద్దింటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటిగడ్డ శాఖాపురంలో వైద్య శిబిరం

### స్పందించిన వైద్య సిబ్బంది అధికారులు

**పెబ్బేరు జులై 29 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల పరిధిలోని వైశాఖాపూరం గ్రామములో ఆదివారం రోజు మీడియోలో వచ్చిన కథనాని జిల్లా వైద్య అదికారుల దృష్టికి తెలంగాణ ఉద్యమకారుడు న్యావాది గోవింద నాయుడు తీసుకువెళ్లడంతో వైద్య బృందం వైశాఖాపూర్ గ్రామానికి తరలివచ్చినారు. గ్రామంలో చికెన్ గూన్యా, వైరల్ ఫీవర్‌తో బాధపుడుతున్న ప్రజలకు వైద్య



శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డా.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించినారు. గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారి ఇంటికి ఇంటింటికి తిరిగి వైద్యము అందించి వారికి మందులు పంపిణీ చేసినారు, అనుమానిత జ్వరాలతో ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించినారు, గ్రామంలో ప్రతి రోజు ఫీవర్ సర్వే నిర్వహించాలని అక్కడున్న వైద్య సిబ్బంది. ఎఎన్ఎంకు , ఆశాకార్యకర్త లకు తెలియజేసినారు. ఈ హెల్త్ క్యాంపులో హెల్త్ అసిస్టెంట్ తిరుపతయ్య, ల్యాబ్ టెక్నిషియ న్ వెంటేష్, ఎఎన్ఎం దీవన్నమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు సమస్యను అధికార దృష్టికి తీసుకువెళ్లిన మరుక్షణం స్పందించినందుకు జిల్లా వైద్యాధికారులకు న్యాయవాది గోవింద నాయుడు తెలంగాణ ఉద్యమకారుడు వజగౌని వెంకటన్న గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి..

### సొంత డబ్బులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం:సిఐ ఆదిరెడ్డి

**జడ్చర్ల, జులై 29 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణం విద్యానగర్ కాలనీకి చెందిన రియల్ వ్యాపారులు హుస్నాబాద్ రాంరెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి దాదాపు 2,20,000 రూపాయలతో కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. స్థానిక సిఐ ఆదిరెడ్డి సిసి కెమెరాల ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సిసి కెమెరాలపై ప్రజలు అవగాహన పెంచుకోవా



లని సూచించారు. కాలనీలోకి ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చిన, చోరీలకు పాల్పడి మరేదైన నేరాలు జరిగిన అందుకు బాధ్యులైన వారిని ఇట్టే కనిపెట్టవచ్చునని అన్నారు. పోలీసులకు సహకరించేందుకు ప్రజలు ముందుకు రావాలని వారి వారి కాలనీలలో కమిటీలు వేసుకుని సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇటీవల పట్టణంలోకి పలు కంపెనీల్లో ఉద్యోగాల కోసం కొత్తవారు వస్తున్నారని వారితో పాటే కొందరు నేరస్తులు వస్తున్నారని అందరినీ అనుమానించలేని పరిస్థితులు ఉండవు. కాబట్టి అనుమానితుల కదలికలను సిసి కెమెరాల ద్వారా గుర్తించవచ్చని అన్నారు. విద్యానగర్ కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన రాంరెడ్డి, సూర్యప్రకాష్‌రెడ్డిలను ఆయన అభినందించారు. ఇలాగే మరికొందరు ముందుకొచ్చి ఇతర కాలనీలలో ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, జులై 29 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన చిటికెల్ శ్రీను (43) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబ పరిస్థితిని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడంతో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చగా... గ్రామానికి చెందిన సిద్ధి వినాయక యూత్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ బృందం సభ్యులు దారమోని గణేష్, నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లయ్య, శేఖర్‌గౌడ్, శ్రీను, బాబు, సురేష్, సైదులు, పరుశరాములు, మల్లేష్, బీజేపీ శ్రీను తదితరులు ఉన్నారు.



# నడిగడ్డలో బిఆర్ఎస్‌దె భవిష్యత్తు..

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగద్దొడ్డి వెంకట్ రాములు





బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న వెంకట్ రాములు ,ఐక్యత చాటుకున్న నాయకులు

**గద్వాల,జులై 29,ప్రభాతవార్త:**రాబోవు ఎన్నికల్లో నడిగడ్డలో బిఆర్ఎస్ హవా కొనసాడుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకట్ రాములు అన్నారు.సోమవారం గద్వాలలోని కెఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళన సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో విఫలమైందన్నారు .ఈ ఎనిమిది నెల ల కాలంలోనే ప్రజలు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారని ,మళ్ళీ బిఆర్ఎస్ పార్టీనే ప్రజలు కోరుకుంటున్నారన్నారు . వచ్చే స్థానికన సమస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు .త్వరలోనే పార్టీని బలోపేతం చేసి సమర్థవంతంగా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొంటామని అన్నారు.ఎమ్మెల్యే పార్టీ మారడం దారుణమైన విషయమన్నారు అభివృద్ధ కోసమే మారినామని చెబుతున్నారని ఎటువంటి అభివృద్ధి కోరుకుంటున్నారని ప్రశ్నించారు .ఏ అభివృద ని ముఖ్యమంత్రి ముందు ఉంచారన్నారు. గద్వాలను ఎఎ రంగాల లో అభివృద్ధి చేస్తారో ప్రజలకు వివరించాలన్నారు. కో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,రాత్రి పగలు శ్రమించి ఎమ్మెల్యే గెలుపు కోసం ఎంతో కష్టం చేశారన్నారు. ప్రజల విశ్వాసాన్ని ఎమ్మెల్యే కోల్పోయాడన్నారు .రాష్ట్రంలో ఎవరు పోయిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని పార్టీని వదులడని పార్టీ పెద్దలు నమ్మకంతో ఉండగా ఎమ్మెల్యే కాంగ్రెస్ లోకి వెళ్ళటం జరిగిందన్నారు .అనుకోకుండా జరిగిన ఈ సంఘటనతో పార్టీ త్వరలోనే కోలుకొని ప్రజల ముందుకు వచ్చిందని .ఈ రోజు ఈ సభకు స్వచ్ఛందంగా ఇంత పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలిరావడం వెనుక పార్టీ పట్ల ప్రజలకున్న విశ్వాసాన్ని నమ్మకాన్ని,కేసీఆర్ ప్రభుత్వం పై ఉన్న ప్రేమను తెలియజేస్తుందని అన్నారు. ఒక వైపు వర్షాల మరోవైపు వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్న ఈ సభకు వందలాదిమంది తరలి వచ్చి సభలు విజయవంతం చేయడం చూస్తుంటే రాబోవు కాలం బిఆర్ఎస్‌దె అన్నారు .కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి వారి ఇష్టపడడం లేదని విషయాన్ని బహిరంగంగానే తెలయపరుస్తున్నారని నాగర్ దొడ్డి వెంకటరాములు వివరించారు .ఎమ్మెల్యే పార్టీ మారిన అనంతరం అనేకమంది అభినందనలు తెలిపినప్పటికీ ఆ అభినందనలు మనస్ఫూర్తిగా వచ్చినవి కావని కాలానికి అనుగుణంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారే తత్వాన్ని మాత్రమే వాళ్ళు అధికారి పార్టీకి వాళ్ల నిరూపించారని తెలిపారు .అధికారి పార్టీకి ఎదురు నిలబడ లేక అభినందనలే తెలిపామని వారు అంటున్నారని వెంకట రాములు చెప్పారు .పార్టీలు మారడం పెద్దోళ్ళకే చెల్లుతుందని అట్టడుగు వర్గాల నాయకులు పార్టీలు మారితే అబండాలేసే వారు ఎన్నిసార్లు పార్టీలు మారారు .ప్రజలకు తెలుసునని ఇకనైనా ప్రజలు వారి నైజాన్ని వారి తత్వాన్ని తెలుసుకొని మసులుకోవాలని సూచించారు .కోట్లు తింటున్న గొప్పల గురించి మాట్లాడని వాకె పేద నాయకుల గురించి గంటలు మాట్లాడతారని ఇది ఈ ప్రాంతానికి శ్రేయస్కరం కాదని ఇక్కడ ప్రజల్లో బ్రహ్మాండమైన మార్పు కోరుకునే తత్వమున్నప్పటికీ అనైక్యత వల్ల ఓడిపోతున్నారని రాబోయే కాలంలో ఐక్యతను ప్రదర్శించి వారిని ఎదుర్కొవాలని ఆయన తెలిపారు .బిఆర్ఎస్ పార్టీని వీడిన ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్లు మళ్లీ పార్టీలోకి వస్తారు ఎందుకు కష్టపడతారని బయట జరుగుతున్న చర్చలు బాధ కలిగిస్తున్నాయని ఆపత్ సమయంలో పార్టీని వదిలిన వారు మళ్ళీ ఎలా పార్టీలోకి వస్తారని ఈసారి అటువంటి పరిస్థితి రానీయమని కష్టపడిన వారికే సముచిత స్థానం లభిస్తుందని అది నాయకత్వం హామీ ఇచ్చిందని వచ్చే ఎన్నికల్లో బీసీలకే టికెట్ కేటాయిస్తామని అధినాయకత్వం గంటాపతంగా చెప్పిందని ఆయన తెలిపారు . ఈసమ్మేళనం ద్వారా ప్రజల శక్తిని ప్రజల సమ్మతన్ని పార్టీ భవిష్యత్తుని నిర్ణయించే దిశగా అడుగులు వేస్తున్నామని పార్టీ నిర్మాణాన్ని పెంచుకొని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని దీటెగా ఎదుర్కొంటామని గత స్థానిక ఎన్నికల్లో జరిగిన విధంగానే ఈసారి ఫలితాలు ఉంటాయని,మళ్ళీ ప్రజలు బిఆర్ఎస్ ని కోరుకుంటున్నారని ఆయర విశ్వాసాన్ని ప్రకటించారు .కాంగ్రెస్ పార్టీ ఎనిమిది నెలల కాలంలోనే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింన్నారు .ఈ సభకు బీచుపల్లి సభ అధ్యక్షత వహించగా,వ్యాఖ్యాతగా కురువ పల్లయ్య ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతపురం జయరామిరెడ్డి,ఎర్రవల్లి రాములు ,రంగు మద్దిలేటి,అతీక్ రహమాన్,పటేల్ జనార్దన్ రెడ్డి,న్యాయ వాదులు దామోదర్,రాము బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు సృజన టవర్ మక్బుల్,బాబు గౌడు ,నరసింహ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# కల్తీ కల్లు నుండి గద్వాల ప్రజలను కాపాడండి

### ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మున్నా భాషా



**గద్వాల జులై 29 ప్రభాతవార్త:** కల్తీ కల్లు కోరల నుండి గద్వాల ప్రజలను కాపాడాలని ఎంఐఎం జిల్లా అధ్యక్షులు మున్నా భాషా అన్నారు. గత మూడు నాలుగు రోజుల నుండి వార్త పత్రికల్లో కల్తీ కల్లు చర్చ జరుగుతుందని దీనిపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండు చేశారు. వేల మంది ఆరోగ్యాన్ని పాడు చేస్తూ అమాయక ప్రజలను ఆసుపత్రి పాలు చేసే ఈ కల్తీ కల్లు ను అరికట్టాలని డిమాండు చేశారు. ఈ కల్లును అలవాటు పడిన ఓ వ్యక్తి అయినా ఇది లేకుండా పిచ్చోడైపోతున్నాడని అన్నారు. ఈ కల్లును సేవించేది కూలీ, నాలి చేసుకునే బీదవారే ఈ కల్తీ కల్లు సేవించి ఆసుపత్రి పాలు అవుతున్నారన్నారు. అయితే వైద్యం కొరకు లక్షల రూపాయలు అవసరమవుతున్నాయని అన్నారు. అతి సామాన్య బడుగు జీవులే ఈ కల్లుని తాగి అనారోగ్యానికి గురవుతున్నారు. అసలు మన నియోజకవర్గంలో ఈత చెట్లు ఎన్ని ఉన్నాయో ప్రతి ఒక్కరికి తెలుసు కానీ ప్రతిరోజు లక్షల్లో వ్యాపారం చేస్తున్నారన్నారు. వీరి లాభాల కొరకు బడుగు బలహీనుల్ని రోగాల పాలు చేసే ఈ మత్తు పానీయం అమ్మే వారిని శిక్షించాల్సిన అధికారులు, నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారన్నారు. అధికారులకు వారి వాటా వారికి ముట్టుతోందని ప్రజలు భావిస్తున్నారు. ఈ అక్రమ సంపాదనతో ఒకవైపు ప్రజల ఆరోగ్యాన్ని మరొకవైపు యువత భవిష్యత్తుని నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను మందుకు, జల్సాలకు, అలవాటు చేసి వారు దేనికి పనికి రాకుండా చేస్తున్నారన్నారు. మన పరిసరాల్లో ఎంత కల్లును సేకరిస్తారో, అంతే కల్లును విక్రయించాలని ఎంఐఎం పార్టీ ప్రజల తరపున డిమాండు చేస్తుందన్నారు. అధికారులు కూడా వీటి మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని లంచాలకు లొంగకూడదని ఇటువంటి లంచాలతో వచ్చే సొమ్ము మీ కుటుంబాలకు శాపంగా మారుతుందని తెలియజేస్తున్నాం అన్నారు. ప్రజల ఆరోగ్యన్ని కాపాడాల్సిన రాజకీయ నాయకులు ఏం చేస్తున్నారు. మీకు కూడా ఇందులో భాగంగా ఉందా అనే ప్రశ్న ప్రజలకు వస్తుందన్నారు. ఇలాంటి వారికి పదవుల్ని కూడా కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు. నిందితుల్ని కఠినంగా శిక్షించాలని కోరారు.

# ఉప్పునుంతలలో భారీగా నల్లబెల్లం పట్టివేత..

### నల్లబెల్లాన్ని తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న ఎక్సైజ్ పోలీసులు

### 4500 కిలోల నల్లబెల్ల, 250 కేజీల పటిక స్వాధీనం.. రూ.15లక్షల విలువైన వాహనం, సామాగ్రి స్వాధీనం

**ఉప్పునుంతల,జులై29 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాలతో ఎక్సైజ్‌శాఖ నాటుసారాను ఆగస్టు31 నాటికి నిర్మూలించాలనే లక్ష్యంతో విస్తృతంగా దాడులు చేపట్టింది. ప్రత్యేక బృందాలతో తండాలలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. అందులో భాగంగా సాటుసారా తయారీని ప్రోత్సహించి లబ్ధి పొందాలని, పల్లెలకు నాటుసారా తయారీకి వినియోగించే నల్లబెల్లం సరఫరా చేసే ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. హైదరాబాద్ నుంచి ఇద్దరు వ్యక్తులు చాలా కాలంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెల్కపల్లి, అచ్చంపేట ప్రాంతాలకు సాటుసారాకు వినియోగించే బెల్లం, పట్టికను పోలీసులకు దొరకకుండా సరఫరా చేస్తూ ఉన్నారు. చాలా రోజులుగా ఎక్సైజ్ అధికారులు సైతం ఈ ప్రాంతంపై నిఘా పెంచారు. మహబూబ్‌నగర్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పక్కా సమాచారం మేరకు సోమవారం ఉప్పునుంతల మండల పరిధిలోని దేవదారికుంట తండా దగ్గర రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు.



పట్టుబడిన నల్లబెల్లం, నిందితులతో ఎక్సైజ్ అధికారులు

ఈ మేరకు హైదరాబాద్ నుంచి వచ్చిన వాహనాన్ని నిలిపి తనిఖీలు నిర్వహించగా అందులో ఉన్న 150 బ్యాగుల బెల్లం,మొత్తం 4500 కేజీల బెల్లాన్ని, 250 కేజీల పట్టికను, 5 లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. ఇట్టి బెల్లాన్ని సరఫరా చేస్తున్న అచ్చంపేట మున్సిపాలిటీకి చెందిన ఎం.సతీష్‌ను అచ్చంపేట మండలంలోని లింగోటం తండాకు చెందిన కాట్రవత్ ప్రేమ్‌చంద్‌ను అరెస్టు చేసనట్లు వారు చెప్పారు. నిందితులను పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు వాహనం, బెల్లం, విలువ రూ. 15 లక్షలుగా ఉంటుందని తెలిపారు. బెల్లాన్ని పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ శ్రీనివాస్, సిఐలు బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శారద, ఎస్సై సృజన్‌రావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు. బెల్లం సరఫరాదారులను పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# మహిళల భద్రతకు రక్షణకి షీ టీమ్స్‌తో భరోసా...

### ఆపద సమయంలో జిల్లా షీ టీమ్ నెంబర్ ఫిర్యాదు చేయవచ్చు

**వనపర్తి ప్రతినిధి జులై 29 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఆదేశాల మేరకు సోమవారం అమరచింత పోలీస్ స్టేషన్ పరిధిలో గల జూరాల డ్యాం వద్ద షీ టీమ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జూరాల వద్ద గల పర్యాటకులకు విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 6303923211 వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.




విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

సైబర్ నేరాలపై మోసపోయిన వ్యక్తులు 1930 కు ఫిర్యాదు చేయాలి అని చెప్పారు. జిల్లా పరిధిలో పాఠశాలలు/కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరి చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ఆకతాయిల వేదింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 6303923211 కి కాల్ చేసిన, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొందాలని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో షీ టీం హెడ్ కాని స్టేబుల్ శ్రీనివాసులు, అమరచింత పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రాములు, షీ టీం కానిస్టేబుల్ కృష్ణయ్య జూరాల డాం వద్ద గల ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 18వ సారి రక్తదానం చేసిన శివప్రసాద్‌రెడ్డి

**ఉట్కూర్,జులై 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీకృష్ణనగర్‌కు చెందిన చింతనపల్లి శివప్రసాద్‌రెడ్డి శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రక్తదానం చేస్తూ రక్తదానం చేయాలని అందరికి అవగాహన కల్పిస్తున్నాడు. రక్తదానం చేయడం ఒక మహా యజ్ఞంలా భావించి 2000లకు పై వ్యక్తులతో రక్తదానం చేసేలా స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా చేశాడు. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ఎన్నోసార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేస్తూ చేయిస్తూ ఒకరి రక్తం ఒకరి ప్రాణం ను వ్వు ఇచ్చే రక్తం మరొకరికి జీవితం రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అనే నినాదంతో ముందుకెళ్తున్న వ్యక్తి శివప్రసాద్‌రెడ్డి ఎన్నో ప్రశంసలు పొందుతున్నారు. రక్తదానం చేయాలంటే అందరు భయపడే సమయంలో రక్తదానం చేసే విధంగా అవగాహన కల్పించేందుకు టీటీడీ తీసుకొచ్చిన సదుపాయాన్ని తెలుసుకొని అక్కడికి వెళ్లి శక్తి ఫౌండేషన్ చేసే సేవా కార్యక్రమాలను తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉన్న అశ్విని ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో వైద్య సిబ్బందికి శక్తి ఫౌండేషన్ చేసే రక్తదాన సేవలను వివరించాడు.



## ఆపద సమయంలో ఎమ్మెల్యే అభయహస్తం



**పెబ్బేరు జులై 29 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని (చెలిమిళ్ళ) 6వ వార్డులో గోనెల అలివేల అకస్మాత్తుగా మరణించడంతో 6వ వార్డ్ ఇంచార్జి ధూపం సర్వేస్ వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశం మేరకు ఆ కుటుంబానికి భరోసాగా దహన సంస్కారాలా నిమిత్తం 5000 రూపాయలు ఆర్థికసహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో ధూపం సర్వేష్ టి రాములు, మాజీ డైరెక్టర్ రాజు గౌడ్ ,శ్రీరాములు, పి రాములు ,బుల్లేట్ రాములు ,భోగిని శివన్న ,ట్రాక్టర్ అంజి, టీ మాసన్న ,బొట్టు రాజు, బోరెల్లి కృష్ణ ,సేవల అధ్యక్షులు జి పరుశరాం ,గద్దమీది పరుశరాం ,గోనెల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**గద్వాల జులై 29 ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రంలో హంపిలోని కుష్ కింద రిసార్ట్‌లో ఎమ్మెల్యే పి.ఏ వినయ్ కుమార్ వివాహం వేడుకలలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంటనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గద్దం కృష్ణా రెడ్డి, విజయ్, రాజశేఖర్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాముడు, కురుమన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**కోయిల్‌కొండ,జులై 29 ప్రభాతవార్త :** తోటి స్నేహితుడైన నీలకంఠం గతకొద్ది రోజులుగా అనారోగ్యం సంభవించి అకస్మాత్తుగా మరణించడంతో నీలకంఠం కుటుంబానికి 2006,2007 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు నీలకంఠం కుటుంబానికి అండగా ఉంటూ కుటుంబానికి కొంతమేర ఆర్థిక సాయం చేశారు. సోమవారం రూ. 22,152ను నీలకంఠం కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో స్నేహితులు పాల్గొన్నారు.

### ఇంటినుంచి వెళ్లిపోయిన యువకుడ్ని

## తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**కెటిదొడ్డి,జులై29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లాపూర్ తండాకు చెందిన విజయ్(17) చెడు వ్యసనాలకు అలవాటు పడనందున తల్లిదండ్రులు మందలించారని కోపంతో మధ్యరాత్రి ఇంట్లో నుండి ఆత్మహత్య చేసుకుంటానని వెళ్లిపోయాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు నిన్నరాత్రి 100కి డయల్ చేయగా కెటిదొడ్డి పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ రంజిత్‌కుమార్, హోంగార్డు శ్రీనవాసులు ఇద్దరు వెతికి యువకుడ్ని పట్టుకుని సోమవారం ఉదయం మల్లాపురం తండాకు తీసుకెళ్లి తల్లిదండ్రులు గంగానాయక్‌కు అప్పజెప్పారని ఎస్సై శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా కెటిదొడ్డి పోలీసు అధికారులకు విజయ్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పండుగ సాయన్నకు ఘన నివాళి



పండగ సాయన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ముదిరాజ్‌లు

**జడ్చర్ల, జులై 29 ప్రభాతవార్త:** నాటి నిజాం కాలంలో పేద ప్రజలను దోచుకున్న, భూస్వాములకు, పెత్తందారులను, అధికారులను, సంపన్నులను ఎదిరించి నాడు వారు దోచుకున్న పేద ప్రజల సొమ్మును లాక్కొచ్చి పేద ప్రజలకు పంచిన ముదిరాజ్ ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పండగ సాయన్న జయంతిని జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. సోమవారం జడ్చర్ల మున్సిపల్ పరిధి కావేరమ్మపేట బొడ్రాయి చౌరస్తాలో ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామ ప్రజలతో కలసి అంగరంగ వైభవంగా పండగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్‌లు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్యం ఉపాధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం



బీఎస్పీ జిల్లా నాయకులు అడ్వకేట్ దశరథ్‌కుమార్

**మక్తల్ టౌన్,జులై 29 ప్రభాతవార్త:** విద్య, వైద్యం ఉపాధి రంగానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో నిర్లక్ష్యం వహించిందని బీఎస్పీ జిల్లా నాయకులు అడ్వకేట్ దశరథ్ కుమార్ సోమవారం మక్తల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి పేద ప్రజలకు ఉపయోగపడే విద్య, వైద్యం ఆరోగ్యంపై బడ్జెట్ కేటాయించడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఓట్ల రాజకీయం చేసి గద్దె నెక్కిన తర్వాత బిసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలతో చెలగాటమాడటం సరికాదని మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబంలో ఉన్న పేదలకు విద్య ఆరోగ్యం పట్ల ఎన్నో సౌకర్యాలు కల్పిస్తామని చెప్పి న ప్రభుత్వం నేడు ఎందుకు బడ్జెట్ కేటాయింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారో అని కనీసం ప్రభుత్వ ఆసుపత్రిలో వర్షాకాలం సీజన్‌లో రైతులు ఎక్కువ పొలాల్లో ఉంటారు. పాము కరిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లో వెళ్తే పాముకాటుకు మందు లేదు ఇది పరిస్థితి అని మండిపడ్డారు.గ్రామీణ నియోజకవర్గ మండల స్థాయిలో ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు హాస్టల్లో కనీసం సౌకర్యాలు లేవు సక్రమంగా బడ్జెట్ కేటాయింపులు చేయలేదు. అసలు విద్యకు బడ్జెట్ ఏ పూర్తిస్థాయిలో కేటాయించలేదు స్వయానా ఉపాధ్యాయుల రోడెక్కి ధర్నా చేస్తున్న పరిస్థితి నేడు తెలంగాణలో నెలకొందన్నారు. ఇదే తరహాలో ప్రభుత్వం కొనసాగిస్తే త్వరలో భారీ ఎత్తున ఉద్యమం ఉంటుందని బీఎస్పీ నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గువ్వలి శివరాజ్, కర్నె బాలరాజ్, డేవిడ్ గోపాలకృష్ణ, వేణు, సమస్తపురం, కృష్ణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ విజయవంతం చేయండి

◆టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిర్సనోళ్ళ బాలరాజ్ మాదిగ



కరపత్రాలు విడుదల చేస్తున్న బీఎస్పీ నాయకులు

**మక్తల్ టౌన్,జులై 29 ప్రభాతవార్త:** ఆగస్టు 6,7,8 తేదీల్లో జరగబోయే టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హలో మాదిగ ఛలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాలను సోమవారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో విడుదల చేశారు. ఎబిసిడి వర్గీకరణ పరిష్కారం కోసం ఛలో ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ఆగస్టు 6న దీక్ష 7న ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ దీక్షలకు టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగతో పాటు, రాష్ట్రనాయకులు, వివిధ జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకత్వం హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ దీక్ష, ధర్నా పాల్గొనేందుకు ఉమ్మడిమహబూబ్‌నగర్ జిల్లానుండి సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజు మాదిగ,నారాయణపేట జిల్లా అధ్యక్షుడు ఎలుక బాలరాజు మాదిగ, నియోజకవర్గ ఇంఛార్జి కర్రి అంజి మాదిగ, శివరాజు, పెద్ద అంజప్ప, కరీం, చిన్నఅంజప్ప, శ్రీనివాసులు,రవి,తిరుమలయ్య, మొగులప్ప, వార్డు కౌన్సిలర్ వెంకటప్ప,రుద్రసముద్రం వెంకటప్ప,మారెప్ప,నాగేష్,నర్సింలు పాల్గొన్నారు.

## చెప్పులు కుట్టే కార్మికులను ఆదుకోవాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ నాయకులు

**వనపర్తి ప్రతినిధి జులై 29 ప్రభాతవార్త:** వనపర్తిలో ఏళ్లుగా రోడ్ల పక్కన చెప్పులు కుట్టే వృతి (చర్మకార) పై జీవిస్తున్న కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ కోరారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో స్నేహ ఫుట్పాత్ వర్కర్స్ సెంటర్‌లో చెప్పులు కుట్టే కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. వనపర్తి పట్టణం రాజీవ్ చౌక్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, గాంధీ చౌక్, కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాల్లో రోడ్ల పక్కన ఎండవానకు కష్టాలు పడుతూ చెప్పులు కుడుతూ జీవిస్తున్నారన్నారు. ఒక్కొక్కరి రోజు ఆదాయం రూ. వంద కూడా మించటం లేదన్నారు. చాలీచాలని ఆదాయంతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆదుకోవలసిన అవసరంఉందన్నారు. పనిముట్లు, ముడిసరుకు (చర్మం,లెదర్) బ్యాంకుల నుంచి ఋణం, నీడ కోసం షెడ్లు ఇవ్వాలన్నారు. చెప్పులు కుట్టే పని వల్ల త్వరగా రోగాల బారిన పడుతున్నారని, ప్రత్యేక వైద్య వసతి కల్పించాలన్నారు.ఎక్కువమందికి ఉండడానికి ఇండ్లు లేవని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. చాలామందికి ఆసరా ఫించన్లు కూడా లేవన్నారు. ప్రతి ఒక్కరికి నెలకు రూ.6వేల ఫించన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల చెప్పుల కంపెనీలు మార్కెట్లోకి రావడంతో వారి వృత్తి పూర్తిగా దెబ్బతిన్నదని ఆదుకోవటం ప్రభుత్వ బాధ్యత అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, నాయకులు కురుమయ్య, శాంతన్న, నజీర్, వెంకటేశ్వర్లు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌడి పీర్ల నిమజ్జనం



**ఆత్మకూర్ జులై29 ప్రభాతవార్త:** మున్సిపల్ కెంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని రాజా వీధిలో సృష్టించినటువంటి కౌడి పీర్ల నిమజ్జనం సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. గత వారం రోజులుగా రాజా వీదిలో ఏర్పాటు చేసినటువంటి కౌడి పీర్లకు ప్రత్యేక ప్రార్ధనలతో పాటుగా ప్రతి రోజు అలైబలై నిర్వహిస్తూ యువకులు కోలాటం మహిళలు బొడ్డేమ్మల వంటి ప్రదర్శనలతో ఉత్సవాలు జరుపుకున్నారు. సోమవారం సాయంత్రం మౌలాలి, జమాలి వంటి కౌడి పీర్లను పట్టనంలోని పురవీధులకుండా ప్రదర్శనలో నిర్వహిస్తూ నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనం ప్రదర్శనలో పెద్ద ఎత్తున యువకులు మహిళలు పాల్గొని బొడ్డెమ్మలు, కోలాటాలు ఏర్పాటు చేసి ఆలయ బలహీన వహించారు.కౌడిపీర్ల నిమజ్జనం సందర్భంగా ఆత్మకూరు సిఐ శివ కుమార్ ఎస్సై నరేందర్లు ప్రత్యేక పోలీసు బందువస్తు ఏర్పాటు చేశారు.

## అడుగుకో గుంత.. అడిగెసెదెట్లా..!

● ఇటిక్యాల చాగాపురం బీటి రోడ్డు అధ్వానం..

● అవస్థలు పడి ప్రయాణిస్తున్న ప్రయాణికులు

● 2 ఏళ్లుగా నరకం చూస్తున్నా వాహనదారులు

**ఇటిక్యాల జులై 29 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఇటిక్యాల రైల్వే స్టేషన్ నుండి చాగాపురం. అక్కడినుండి శాంతి నగర్ వరకు అదేవిధంగా షాబాద్ అడ్డా రోడ్డు నుండి వేముల గ్రామం వరకు బీటీ రోడ్డు పూర్తిగా పాడైపోయి అడుగుకో గుంతల తయారై అద్వాన్నంగా మారి పోయింది. గుంతల మయంగా మారిన రోడ్డు పై ఆటోలలో ద్విచక్ర వాహనాలలలో ప్రయాణించేవారు అవస్థలు పడుతూ నిత్యం ప్రయాణిస్తుంటారు. ఇటిక్యాల రైల్వే స్టేషన్ నుండి చాగాపురం, రామాపురం, శాంతినగర్, షాబాద్ అడ్డరోడ్ నుండి వేముల వరకు రోడ్డు గుంతల మయంగా మారి 2 సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నా రు. ఈ రోడ్డుకు కనీసం మెయింటెనెన్స్‌కు కూడా నోచుకోవడం లేదని అసలే వర్షాకాలం ప్రారం భం కావడంతో నిత్యం గుంతల మయంగా మారి అడుగుకో గుంతక ఏర్పడిన రోడ్డున పైన వాహనదారులు ప్రయాణికులు అవస్థలు పడుతూ ప్రయాణిస్తుండగా వ్యవసాయ సీజన్ కావడం రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసేందుకు నిత్యం ఈ రోడ్డు పైనే శాంతినగర్,ఎర్రవల్లి , గద్వాల. పెబ్బేరు వంటి ప్రాంతాలకు ప్రయాణిస్తుండగా మరోపక్క వ్యవసాయ కూలీ పనులు చేసేందుకు వస్తుండగా అలాంటి వారు సైతం ఇబ్బందులు పడుతూ ప్రయాణించి తిరిగి సొంత గ్రామాలకు వెళుతుండగా రెండేళ్లుగా పాడైపోయి గుంతల మయంగా మారిన బీటీ రోడ్డుకు అలంపూర్ ఎమ్మెల్యే దృష్టి పెట్టి కనీస మరమ్మత్తులు చేపట్టేలా చూడాలని గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు.



రైల్వే స్టేషన్ సమీపంలో బీటి రోడ్డు పాడైపోయి అధ్వాన్నంగా మారిన ఇటిక్యాల చాగాపురం రోడ్డు



అడుగుకో గుంతగా మారిపోయిన ఇటిక్యాల శాంతి నగర్ రహదారి

## నరకప్రాయంగా ప్రధాన రోడ్లు

■ గుంతలమయమైన రోడ్లతో ప్రమాదాలు

**బిజినేపల్లిజులై29 ప్రభాతవార్త:** బిజినేపల్లి నుండి మంగనూర్, వట్టెం, మహదేవునిపేట గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి రోడ్లు గుంతలమయంగా మారాయి. ఈ రోడ్లపై ప్రయాణం వాహనదారులకు నరకప్రాయంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ బిటి రోడ్లను వేసినప్పటి నుంచి ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రోడ్లంతా గుంతలమయం అయ్యాయని ఈ ప్రధాన రోడ్లపై ఆటోలు కాని, ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే కష్టతరంగా ఉంది వాహనదారులు, ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నారు. ఈ రోడ్లపై పూర్తిగా గుంతలు ఉండదంతో వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని ఆటోల యజమానులు, డ్రైవర్లు వాపోతున్నారు. ప్రయాణీకులు సైతం ప్రయాణం చేయాలంటే ఒళ్లు హూనం అవుతుందని ఆయా గ్రామాల్లో ప్రజలు చెబుతున్నారు. రాత్రివేళ ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనంలో వెళ్లాలంటే ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయోనని ఆందోళన చెందుతున్నారు. గతంలో ఈ రోడ్లపై జరిగిన పలు ప్రమాదాల్లో ఎంతోమంది వికలాంగులుగా మారిపోగా పలువురు మృత్యువాత పడిన సంఘటనలులేకపోలేదు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి మండల కేంద్రం నుండి ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులపై పడ్డ పెద్ద పెద్ద గుంతల్ని సరిచేసి అటు వాహనాదారులకు, ఇటు ప్రయాణీకుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.



గుంతలమయమైన రోడు



ప్రమాద భరితంగా మారిన ప్రధాన రహదారులు

## ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**ఆత్మకూర్ జులై 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మెప్మా శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్నటువంటి రిసోర్స్ పర్సన్‌లను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమకు వేతనాలు చెల్లించాలని సోమవారం రోజు ఆత్మకూరు మండలానికి చెందిన ఆర్పీలు మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ఆర్పీలుగా విధులు నిర్వహిస్తూ సమాజంలో మహిళలకు అనేక రకాలుగా తమ సేవలో అందిస్తున్నామని ప్రభుత్వం మాత్రం తమకు కేవలం 4000 రూపాయలు చెల్లించి చేతులు దులుపుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ప్రతి విషయంలో తోడ్పాటునందిస్తూ ఆర్థికపరంగాఅభివృద్ధి పరిచేందుకు తాము నిరంతరం సమయపాలన లేకుండా వ్యలు కొనసాగిస్తామని ప్రభుత్వం మాత్రం తమ చేత వెట్టిచాకిరి చేయించుకుంటూ వేతనాలు చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్రం ప్రభుత్వం స్పందించి ఆర్పీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మెల్యే చేశారు. ఇందుకు సంబంధించి ఆర్పీలను ఆదుకునేందుకు తాను నేరుగా ముఖ్యమంత్రితో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్ని రకాలుగా ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు అందించనున్నట్లుగా ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఆర్పీలు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వేణుగోపాల్,పల్లవి,అంజమ్మ ,స్వర్ణలత ,జయమ్మ, తదితరులతో పాటుగా పలువురు మహిళలు పాల్గొన్నారు.



మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేస్తున్న ఆర్పీలు

## ప్రయోగాత్మక ఆలోచనలపై యువత దృష్టి పెట్టాలి

●వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి రూరల్ జులై 29 ప్రభాతవార్త:** యువత ఉన్నత చదువులు అభ్యసించి ప్రయోగాత్మక ఆలోచనలు కలిగి యువకులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పంటలకు, చీడపీడల నివారణ కోసం రసాయనాలను పిచికారి చేసే సమయంలో రైతుల శరీర రక్షణ యువకులు వేముల ప్రవీణ్, ఓం ప్రకాష్‌లు వినూత్నంగా తయారుచేసిన ప్రత్యేక వస్త్రం గురించి ఎమ్మెల్యే కి వివరించారు. సోమవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే కార్యాలయంలో వారు ఆయనతో కలిసి మాట్లాడారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రైవేట్ కంపెనీ తరపున ఒక ప్రత్యేక వస్త్రాన్ని తయారు చేస్తున్నామని అందుకు తమ సహకారం కావాలని వారు ఎమ్మెల్యే ని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రజలకుఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలపైమీలాంటి యువత దృష్టి సారించి అధునాతన వ్యవసాయాన్ని పెంపొందించేందుకు సహకరించాలని నూతన వస్త్రాన్ని తయారుచేసిన వారిని ఆయన అభినందించారు.



ప్రత్యేక వస్త్రాన్ని తయారు చేసిన యువకులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

## గోరింటాకు పెట్టుకుందాం!



**వనపర్తి టౌన్ జులై 29 ప్రభాతవార్త:** ఆషాడ మాసంలో సహజ సిద్ధంగా దొరికే ప్రకృతి వరదాయని గోరింటాకు పెట్టుకుంటే మహిళ లకు ఆరోగ్యం, సౌభాగ్యం, ఆనందరం కలుగుతాయని వనపర్తి జిల్లా పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు చెన్న పద్మ తెలియ జేశారు. అయ్యప్ప ఆలయంలో జరిగిన గోరింటాకు పెట్టుకుందాం అనే కార్యక్రమంలో గౌరీ దేవి రుథారాంశంతో వెలసిన గోరింటాకు ఆషాడ మాసంలో పెట్టుకుంటే మహిళలకు ఆరోగ్యం ఆనందరం సౌభాగ్యం కలుగుతాయని, గోరింటాకులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, అరచేతిలో గర్భాశాయ ప్రధాన నాడులు ఉంటాయి గోరింటాకు పెట్టుకోవడం వల్ల అధిక ఉష్ణాన్ని తగ్గించి గర్భాశయ దోషాలు బాధలు తగ్గి పోతాయని బాలింతలకు డెలివరీ తర్వాత గోరింటాకు ముద్దను ఇవ్వడం వల్ల ప్రసవం వల్ల కలిగే బాధలు తగ్గిపోతాయని తెలియజేశారు. శరీర ఉష్ణాన్ని బట్టి గోరింటా ముదురు లేదా ఆరంజ్ రంగులో పండుతుంది మందారంలా పండు తే మంచి మొగుడువస్తాడని గన్నేరులాపండితే కలవారు వస్తారని గోరింటాకు పెట్టుకోవడంవల్ల స్త్రీ త్వపు హార్మోన్ పనితీరు చక్కగా అయి శరీరం మరింత కోమలంగా తయా రవుతుంది అందమైన భర్త వస్తాడని భర్త ప్రేమగా చూసుకుంటాడని అంటారు. తలకు పట్టించి తల స్నానం చేస్తే జుట్టు ఆరోగ్యంగా కండిషనర్‌గాపని చేస్తుంది.గోరింటాకును అతివలు ఆదరిస్తే ఆనందంగా ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్న పద్మ పద్మశాలి సంఘంవనపర్తి జిల్లా మహిళాఅధ్యక్షురాలు,మాజీ కౌన్సిలర్ నందిమల్లశారద, గంజిరత్నమ్మ, కెంచెభాగ్యమ్మ, తిరుమల సక్కు బాయి, సారంగ శిరీష, వరకాల లక్ష్మి, చెన్న సరిత, శ్రీదేవి, స్వాతి, వనపర్తి పట్టణ పద్మశాలి సంఘం కార్యవర్గం, వనపర్తి జిల్లా పద్మ శాలి సంఘం కార్యవర్గం పాల్గొన్నారు.

## స్కిల్ యూనివర్సిటీపై సీఎం పునరాలోచించాలి

**వెల్దండ, జులై 29 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశించాము కానీ సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం కల్వకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో రంగారెడ్డి జిల్లా కందుకూరుకు కేటాయిస్తున్నామని చెప్పడంతో ప్రజలు నిరాశ చెందారని, ప్రభుత్వం వెంటనే పునరాలోచించి కల్వకుర్తి నియోజకవర్గంలోఏర్పాటు చేయాలని బీజేపీనియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కల్వకుర్తి నియోజకవర్గంలో పర్యటిచి ఎన్నో వరాలు కురిపిస్తాము అనుకున్నాము కానీ కొన్ని మాత్రమే ప్రకటనలకు పరిమితమయ్యాయన్నారు. 100 పడకల ఆసుపత్రికి ఇది వరకే అనుమతులు ఉన్నాయని, కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరారు. కేఎల్ఐ కాల్వలు ఇప్పటి వరకు పూర్తి కాక నిరాశలో ఉన్నారని, కేంద్రమంత్రి గడ్కరీని బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి ఆధ్వర్యంలో కలిసి హైదరాబాద్-శ్రీశైలం 6లైన్ల జాతీయ రహదారిగా గుర్తించి నిధులు కేటాయించాలని కోరామన్నారు. జిల్లాలో డిజిటల్ సంతకాలు పెండింగ్‌లో ఉన్నాయని, కలెక్టర్ వెంటనే స్పందించి డిజిటల్ సంతకాలకు క్లీయరెన్స్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్‌రెడ్డి,మాజీఎంపీటీసీ జంగయ్యయాదవ్, బాలస్వామి, విష్ణుగౌడ్, వెంకటయ్య, వెంకటేష్‌లు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వై.శేఖర్‌రెడ్డి

## పెండింగ్ స్కాలర్‌షిప్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

**మహబూబ్‌నగర్,జులై29 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజులపాట ఎస్ఎఫ్ఐ విద్యా విజ్ఞానానికి శిక్షణ తరగతులు నిర్వహించారు. సోమవారం ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశం మహబూబ్‌నగర్ సిఐటియ జిల్లా కార్యాలయంలో నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి పాల్గొని మాట్లడుతూ 2019 నుండి 2024 వరకు దాదాపుగా 6 సంవత్సరాల కాలంపాటు 8 వేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ బకాయిలో ఉన్నాయని తెలిపారు. చాలా మంది విద్యార్థులు స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుతున్నారని స్కాలర్‌షిప్ విడుదల కానందువలన విద్యార్థులు విద్యకు దూరమైన పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తుందని తెలిపారు. మహబూబ్‌నగర్‌కి రావాల్సిన 1100 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పాలమూరు యూనివర్సిటీకి అధిక నిధులు కేటాయించాలని వారన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా వలసల జిల్లా వెనుకబడ్డ జిల్లా పేరు ఉన్నప్పటికి చాలామంది విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, విద్యార్థులు చదువుకోవడానికి బయటికి వస్తున్నారని అన్నారు. వాళ్లకు స్కాలర్‌షిప్ ఇవ్వకపోవడం చాలా దారుణమని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి మొన్న స్కాలర్‌షిప్ విడుదల చేస్తామని చెప్పడం జరిగింది. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని వారన్నారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు నందు, ఈశ్వర్, రాధిక, శ్రీనాథ్, సాయి, మధు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## వేణుకాలనీ పార్కును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**గద్వాల జులై 29 ప్రభాతవార్త :** గద్వాల పట్టణం 3వ వార్డ్ వేణుకాలనీ పార్కును ఓపెన్ జిమ్ పరికరాలను మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులు యాదవ్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళల కోసం ఓపెన్ జిమ్ చిన్నారుల కోసం అట సామాగ్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్కులో పెరిగిన పిచ్చి మొక్కలు డోజర్ ద్వారా శుభ్రం చేయించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ఉదయం సాయకాలం వాకింగ్ వచ్చే కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరిరాము వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం విజయవంతం



కంటి అద్దాలు అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**వెల్దండ, జులై 29 ప్రభాతవార్త:** నియోజకవర్గ నిరుపేదల శ్రేయస్సే ధ్యేయంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు కొనసాగుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్దండ మండల కేంద్రంలోని ఏవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర నేత్రాలయ వారిచే ఈ నెల 19న ప్రారంభమై 11 రోజుల పాటు నిర్వీరామంగా కొనసాగిందన్నారు. శిబిరంలో 2500 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 150 మంది కంటి శుక్లాల ఆపరేషన్లను విజయవంతం చేసి 1600మందికి ఉచితంగా కంటి అద్దాలను అందించినట్లు తెలిపారు. 220 మందిని శంకర నేత్రాలయ చైన్నె ఆసుపత్రికి రెఫర్ చేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్‌ఆధ్వర్యంలో మరిన్నిసేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు.కార్యక్రమంలో అనిల్‌గౌడ్,రచ్చ శ్రీరాములు, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి,మల్లయ్య,రమేష్‌నాయక్, కొండలుయాదవ్, యూసుఫ్, కొండల్‌రెడ్డి, మల్లేష్, రాహుల్ తదితరులు ఉన్నారు.

## మాలపల్లిలో నూతన పోలీస్ చట్టాల గురించి అవగాహన

**పెబ్బేరు టౌన్ జులై 29 ప్రభాతవార్త:** పెబ్బేరు పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో పెబ్బేరు ఎస్సై తోమాలపల్లి గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ యువకులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. రైతులు గాని యువకులుగాని క్షణికావేశం కోకుండా చిన్నచిన్న తగాదాలకు పోకుండా గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి తగాదాలు కొట్లాటలకు పోకుండా ఉండాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా కొత్తగా వచ్చిన చట్టాల గురించి అవగాహన చేయడం జరిగింది. గ్రామంలో నేషనల్ హైవే సెవెన్ 44 ఉన్నది కాబట్టి గ్రామంలో యువకులు సైకిల్ మోటార్లపై జాగ్రత్తగా పోవాలని సూచించడం జరిగింది. పోలీస్ చట్టాల గురించి అందరికీ అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ నేరగాల గురించి ఎలా ఉండాలి సెల్ఫోన్లో ఎలా ప్రవర్తించాలి ఎవరికి సమాచారం ఇవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై హరిచంద్ర ప్రసాద్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాసులు గౌడ్,పోలీస్ సిబ్బంది, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ,గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కొత్త చట్టాల గురించి అవగాహన కల్పిస్తున్న పెబ్బేరు ఎస్సై

# ర్యాలం పాడు రిజర్వాయర్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

- రైతులకు రెండు పంటలకు నీళ్లు ఇవ్వాలి
- బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి

**గద్వాల,జులై 29 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా దరూర్ మండలం లోని ర్యాలంపాడు రిజర్వాయర్ ను,పంపు హౌస్‌ను పరిశీలించిన బిజెపి జిల్లా నాయకులు సందర్శించారు జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాటాడుతూ మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గద్వాల నుండి హైదరాబాద్ దాక పాతయాత్ర చేసి పోరాటంతో ఆనాడు నెట్టెంపాడు సాధించుకోవడం జరిగింది.నెట్టెంపాడు రిజర్వాయర్‌రెండు లక్షల ఎకరాలకు నీరు అందించిన డీకే అరుణ పోరాట ఫలి తమే అని అన్నారు ర్యాలంపాడు రిజర్వాయర్ కు నాలుకు టీఎంసీలు సామర్థ్యం ఉంటే ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యం వలన అది ఒక టీఎంసికి పరిమితమైందని అన్నారు. డీకే అరుణ 90% పనులు పూర్తి చేస్తే 10 సంవత్సరాల అధికారంలో ఉన్న నాయకులు 10 శాతం పనులు పూర్తి చేయలేదన్నారు.ఈ 10 శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు రెండుపంటలు పండించు కునే విధంగా ఉంటుందని అన్నారు.ర్యాలంపాడు రిజర్వాయర్ వెంటనే మరమ్మత్తులు చేయించి 4టీఎంసీ,నీటిని, నిలపాలని చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని అన్నారు.ఆనాడు ర్యాలంపాడు రిజర్వాయర్‌ను ప్రారంభించి డీకే అరుణ నాలుగు టీఎంసీలు నీళ్లుఇస్తే ఈనాటి వరకు కాలువలకు మరమ్మత్తులు చేయలేదని ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి చొరవ చూపి కాలువల్లో ముళ్ళ కంపలు తీసి చివరి ఆయకట్టు వరకు నీరందించే విధంగా అధికారులు చొరం చూపాలని అన్నారు .నెట్టెం పాడు ప్రాజెక్టు ద్వారా ప్రతి ప్యాకేజీ పూర్తి చేయాలని గుట్ట ఎత్తిపోతల పథకం ,99 ప్యాకేజీ పూర్తి చేయాలని అన్నారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాదయాత్ర చేసి రిజర్వాయర్ పెండిగ్ పనులు పూర్తి అయ్యేంతవరకు భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్షుడు అన్నారు.ర్యాలంపాడు రిజర్వాయర్ నాలుగు టీఎంసీలు నిండితే మూడు మోటార్లు పని చేయాలని కానీ ఇక్కడ ఒక మోటార్ పనిచేస్తుందని అన్నారు .మోటార్ల దగ్గర పనిచేసిన ఉద్యోగులు ప్రతి సంవత్సరాల ఒక ఏజెన్సీకి మారుస్తుండడంతో తక్కువ జీతాలు ఇస్తున్నారని,వాళ్లకు ప్రభుత్వం నడిపిస్తే ఎక్కువ ఉద్యోగులు కావాలని ఏజెన్సీకి ఇవ్వడంతో తక్కువ ఉద్యోగులను పెట్టి నడిపించి వాళ్లకు పనికి వేతనం ఇవ్వడం లేదని వీళ్లకు ఏజెన్సీ రద్దుచేసి ప్రభుత్వం



ర్యాలంపాడు రిజర్వయర్‌ను పరిశీలిస్తున్న బీజేపి నాయకులు

ద్వారా సరైనా వేతనం ఇవ్వాలని అన్నారు.ఆ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు మధుసూదనయ్య,దరూర్ కిష్టన్న, దేవదాస్,అనిల్,మర్ల బీడు జనార్ధన్‌రెడ్డి,మల్లేం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి,పాలవాయి రాముడు,గూడూరు నాగప్ప నరసింహ శెట్టి డబ్బిలేటి నరసింహ ,మోహన్ రెడ్డి,ఓంకార్ తదితరులు పాల్గొన్నారు .

## శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత

- 3 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి నీరు విడుదల
- పరివాహక ప్రాంతంలో అప్రమత్తం చేసిన అధికారులు



శ్రీశైలం డ్యాం గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతున్న నీరు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 29 ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తింది. గతరెండు మూడు రోజులుగా 4 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు చేరడంతో డ్యామ్ నిండుకుండలా మారింది. దీంతో సోమవారం ఎట్టకేలకు శ్రీశైలం గేట్లు ఎత్తి అధికారులు దిగువకు నీటిని విడుదల చేశారు. కర్నూలు చీఫ్ ఇంజనీర్ కబీర్‌భాష నేతృత్వంలో డ్యామ్ అధికారులు మూడు గేట్లు పది అడు గుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఒక్కో గేటు నుంచి 27వేల క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా 6,7,8 గేట్ల ద్వారా 81 వేల క్యూసెక్కుల వరదను దిగువన నాగార్జునసాగర్‌కు విడుదల చేశారు. డ్యామ్ గేట్లు ఎత్తడంతో పరివాహక ప్రాంత ప్రజలను మత్స్య కారులను అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసింది.

## భూత్పూర్ ఎంపిపి ఎవరో..?

**మొదటి పేజీ తరువాయి భాగం..**

దక్కించుకుని స్థాని కంలో కొంత పట్టును సాధించాలనే తపనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఏదే మైనా ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలు గతంలో కంటే భిన్నంగా ఉంటాయని కొందరు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ము ఖ్యంగా ఈ సారి సర్పంచులకు సీఈసీ ఖచ్చితమైన నిబంధన లుపెట్టే అవకాశాలున్నాయని చెబు తున్నారు.సర్పంచిగా పోటీచేసే అభ్యరికి కనీసం మెట్రికులేషన్ విద్యార్హతతో పాటు ఎలాంటి క్రిమినల్ కేసులోఉండరాదు, స్థానిక సంస్థల ఎన్నికలో పోటీచేసే అభ్యర్థి తప్పనిసరిగా ఆ వార్డుకు సంబంధించినవాడై ఉండాలని, ఇద్దరే సంతానం కల్గి ఉంచాలని,పోటీచేసే అభ్యర్థి డిఫాల్టరై ఉండరాదనే ప్రధాన నిబంధనలుంటే టికెట్టునాశించే ఆశావహులు, అభ్యర్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతందని పలువురు రాజకీయ పరిశీలకులు,మేధావులు భావిస్తున్నారు. అయితే గత రెండు దఫాలుగా ఎంపిపి స్థానం దక్కించుకుని అధికారం చెలాయించిన బీఆర్ఎస్ కూడా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపిపి స్థానంతో అధిక స్థానాలు దక్కించుకుని పార్టీకి పూర్వవైభవాన్ని తేవాలని మాజీ ఎమ్మెల్యే ఆలతో పాటుపార్టీ నేతలు ఆరాటపడుతున్నారు.బీజేపీకూడాఈ సారి గట్టిపోటీ నీయదంతోపాటు అధిక స్థానాలు సర్పంచి,ఎంపీటీసీ స్థానాలు దక్కించుకుని స్థానిక సంస్థలలోతనప్రాభవాన్నిచాటేందుకువిశ్వప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

## డయల్ 100కు తక్షణమే స్పందించాలి



**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్, టౌన్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే పోలీస్ సిబ్బందికి అందరూ ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సిబ్బంది ఎవరైనా మంచిపని చేస్తే మంచి రివార్డు ఇస్తానని, ఒకవేళ తప్పుడు పనులు చేస్తే శాఖాపరమైన పనిష్మెంట్ ఇస్తానని అన్నారు. సిబ్బందికి సంబంధించి శాఖాపరమైన ఎలాంటి పనులైన తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు,ఎంటిఓ/ఆర్ఐ నగేష్,ఐటి కోర్ సిబ్బంది, ఎంటి సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ విస్తృత పర్యటన



హైమస్ట్ లైట్లు ప్రారంభిస్తున్న ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

**మొదటి పేజీ తరువాయి భాగం..**

బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలోతిరుమల వెంకటేష్,శివశంకర్,నాని,చెన్నయ్య,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**ఐదో వార్డులో బోరు ప్రారంభం :** కౌన్సిలర్ వనజ, కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, శివశంకర్, కాలనీ వాసులు రామస్వామి, అంజి, యాదయ్య శివరాములు, ప్రవీణ్‌కుమార్, వాల నాగయ్య, బచయ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కరపత్రం విడుదల

**కోయిల్‌కొండ,జులై 29 ప్రభాతవార్త:** టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కరపత్రాన్ని జిల్లా టీఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పారుపల్లి వెంకటయ్య ఆవిష్కరించారు. సోమవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలో ఆయన మండల టిఎమ్మార్పీఎస్ నేతలతో స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశమై ఛలో ఢిల్లీ కరపత్రాన్ని విడుదల చేశారు. వచ్చేనెల ఆగస్టు 6,7 తేదీలలో హాలో మాదిగ ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన అన్నారు. ఏబిసిడి వర్గీకరణ పరిష్కారం కోసం ఛలో ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేపట్టడం జరుగుతుందన్నారు. ఢిల్లీలో టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షలకు టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటిక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు శిరసునల్ల బాలరాజు మాదిగ తదితర నేతలు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండలం నుంచి టీఎమ్మార్పీఎస్ నేతలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దింటి రాజు, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు గువ్వకురుమయ్య, ప్రధాన కార్యదర్శి నందు ట్రైలర్ వడన్న, నియోజకవర్గ కార్యదర్శి నర్సింలు, మండల నేతలు ముచ్చింతల మైబు, గజ్జల హరీష్, రాజేష్, వెంకటేష్, బాలస్వామి, చెన్నయ్య, హనుమంతు, రవి, వింజమూరు రాములు, ఎల్లారెడ్డిపల్లి చెన్నయ్య, పెద్దింటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమించండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జులై 29 ప్రభాతవార్త:** కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సభ్యులు ప్రజా సమస్యలను తీసుకొని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని, సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ పిల్లి గోపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో మూడోసారి అధికార పీట మెక్కిన తర్వాత పాత సీసాలో కొత్తనీరు మాదిరిగా ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు ఉధృతం చేస్తుందని, పాత మంత్రులే అదే శాఖలు వారే మంత్రులుగా ఉన్నారని, బిజెపి మోడీ నాయకత్వంలో ఆర్ఎస్ఎస్‌లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనరాదనే నిషేధాన్ని ఎత్తివేయడం ఆందోళనకర విషయం అన్నారు.ఫాసిస్టు సిద్ధాంతాలు కలిగిన మత విద్వేషాలు సృష్టించే ఆర్ఎస్ఎస్ దాని భావజాలంలో పని చేయడానికి ప్రభుత్వ ఉద్యోగులను అనుమతించడం సిగ్గుచేటని అన్నారు. లౌకతత్వం ప్రజాస్వామ్యాన్ని కూలదోసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం బొటాబొటీ మెజార్టీతో చంద్రబాబు, నితిష్ దయాదాక్షిణ్యాలతోఅధికారంలో కొనసాగుతుందన్నారు. మోడీ అవలంబిస్తున్న నియంతృత్వం అప్రజాస్వామిక విధానాల వల్ల ఎన్నికల కమిషన్, ఇన్‌కం టాక్స్, కాగు, ఎన్ఐఏ, సిబిఐ తదితర రాజ్యాంగ సంస్థలను ఉపయోగించుకొని అక్రమ పద్ధతుల్లో అధికారంలోకి వచ్చారని, కేవలము ఎన్డీఏ చంద్రబాబు నితీష్ ఎంపీలతో మోడీ ప్రధానిగా ఉన్నాడని, నేడు ఇండియా కూటమి గట్టి ప్రతి





సమావేశంలో మాట్లాడుతున్న సాగర్

పక్షంగా ప్రజా సమస్యలను ముందుకు తెస్తుందన్నారు. ఈ క్రమంలో పార్టీ సభ్యులు ప్రజాసంఘాలు ప్రజా సమస్యలు తీసుకొని ఉధృత పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఎ. రాములు మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను పరిష్కారం కోసం పోరాటాలు సిద్ధం కావాలని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదాకోసం, ప్రాజెక్టు పూర్తి కావడానికి నిధుల సమీకరణకు ప్రభుత్వంపై పోరాడాలన్నారు.ఉదండాపూర్, కరివెన ఎత్తిపోతల పథకాల నిర్వాసితుల సమస్యల సాధనకు ఉద్యమించాలన్నారు. సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఆర్.రాంరెడ్డి, కిల్లెగోపాల్ క్రియాశీలకంగా ప్రజా సమస్యలపై సర్వే చేసి వాటి పరిష్కారం కోసం పోరాడాలన్నారు. స్థానిక సమస్యలను అధ్యయనం చేసి రైతు రుణమాఫీ మహిళా సమస్యలపైన విద్యా, వైద్య సమస్యలపై పోరాడాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, పద్మ,రాజ్‌కుమార్, మోహన్, జగన్, గౌసియాబేగం, హనుమంతు, ప్రశాంత్, భరత్, ఈశ్వర్, నందు తదితరులు పాల్గొన్నారు.

## బకాయిపడ్డ డీఏలను వెంటనే విడుదల చేయాలి

**వనపర్తి టౌన్ జులై 29 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు బకయిలు పడ్డ నాలుగు డి ఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్. రవిప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి పట్టణంలోని టిఎన్జీఓ భవనంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమా వేశం సందర్భంగా వారుమాట్లాడుతూ పిఆర్సి మీ వెంటనే ప్రకటించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పారిశుద్ధ్య కార్మికులను వెంటనే నియామించాలని కోరారు. పాఠశాలలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించాలని, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని గావించాలని కోరారు. గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులు పదోన్నతులకు, బదీలలకు నోచుకోలేదని, కాంగ్రెసు ప్రభుత్వం వచ్చాక స్పందించి పదోన్నతులు బదిలీ చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు. జిల్లాలో టీఎస్ యూటిఎఫ్ ఉద్యమ వ్యాప్తికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షుడు ఎండి హామీద్, టీఎస్ యుటిఎఫ్





మాట్లాడుతున్న ఎస్. రవి ప్రసాద్‌గౌడ్

సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్ హనుమంతు, రిటైర్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రామన్ గౌడ్, కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్,అరుణ, అనసూయ, తిమ్మప్ప, చిరంజీవి,లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణ్ నాయక్, జిమురళి, పిశ్రీనివాసులు, భగవంతు, ఎవెంకటేష్, యం కృష్ణయ్య డి రాము, కుర్మన్న పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**పెబ్బేరు జులై 29 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపాలిటీ 3వ వార్డ్ కు చెందిన యాపార్ల శాంతన్న భార్య బాలమ్మ అనారోగ్యంతో మరణించగా ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మృతురాలి దహన సంస్కారాల నిమిత్తం ఆర్థిక చేయుతగా 5000 వేల రూపాయలు అందచేయమని పంపగా ఇట్టి ఆర్థిక చేయూతనుకాంగ్రెస్ పార్టీ నాయకులు మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో సత్యానారాయణ రెడ్డి, నరసింహ గౌడ్,గోనెల ఎల్లయ్య,వైనమోని రాములు, చింతకాయల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, జూలై 29 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రానికి సంపంగి ఎల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డితో పాటు సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్‌లు వేర్వురుగా పరామర్శించి రూ.5వేల చొప్పున కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పీఎసీఎస్ వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, బాలస్వామి, పీఎసీఎస్ మాజీ చైర్మన్‌మోహన్‌రెడ్డి, విష్ణుగౌడ్, యాదగిరితో పాటు తదితరులు ఉన్నారు.



## మూడు రోజులపాట ఎస్ఎఫ్ఐ విద్యా విజ్ఞానానికి శిక్షణ తరగతులు

**మహబూబ్‌నగర్,జులై29 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజులపాట ఎస్ఎఫ్ఐ విద్యా విజ్ఞానానికి శిక్షణతరగతులు నిర్వహించారు. సోమ వారం ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశం మహబూబ్‌నగర్ సిఐటియ జిల్లా కార్యాలయంలో నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి పాల్గొని మాట్లడుతూ 2019 నుండి 2024 వరకు దాదాపుగా 6 సంవత్సరాల కాలంపాటు 8 వేల కోట్ల రూపా యల స్కాలర్షిప్ బకాయిలో ఉన్నాయని తెలిపారు. చాలామంది విద్యార్థులుస్కాలర్షిప్‌లపై ఆధారపడి చదువుతున్నారని స్కాలర్షిప్ విడుదల కానందువలన విద్యార్థులు విద్యకు దూరమైన పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తుందని తెలిపారు. మహబూబ్‌నగర్‌కి రావాల్సి న 1100కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేయాలనివారు డిమాండ్ చేశారు.పాలమూరు యూనివర్సిటీకి అధిక నిధులు కేటాయించాలని వారన్నారు. మహబూబ్‌నగర్ జిల్లావలసల జిల్లావెనుకబడ్డ జిల్లా పేరు ఉన్నప్పటికి చాలామంది విద్యార్థులు ఇప్పుడిప్పుడే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, విద్యార్థులు చదువుకోవడానికి బయటికి వస్తున్నారని అన్నారు.వాళ్లకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం చాలా దారుణమని అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి మొన్న స్కాలర్షిప్ విడుదల చేస్తామని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్, నాయకులు నందు,ఈశ్వర్, రాధిక, శ్రీనాథ్, సాయి, మధు, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**గద్వాల జులై 29 ప్రభాతవార్త :** గద్వాల పట్టణం 3వ వార్డ్ వేణుకాలనీ పార్కును ఓపెన్ జిమ్ పరికరాలను మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులు యాదవ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళల కోసం ఓపెన్‌జిమ్ చిన్నారుల కోసం అట సామాగ్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పార్కులో పెరిగిన పిచ్చి మొక్కలు డోజర్ ద్వారా శుభ్రం చేయించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండాచూడాలని సూచించారు.ఉదయం సాయకాలం వాకింగ్ వచ్చేకాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరిరాము వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి, జూలై 29 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన చిక్కొండ చిన్న అంజయ్య అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు పరామర్శించి మృతుడి భార్య మల్లమ్మకు రూ.3వేల ఆర్థిక సహాయన్ని అందించారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవిగౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు బాల్ జంగయ్య, కాంగ్రెస్ నాయకులు ఎముక రవి, మల్లయ్య, రంగారెడ్డి, బీరయ్య, సుల్తాన్, సత్తేల్, బీరయ్య, వెంకటయ్య, కృష్ణ, మల్లయ్య, నరసింహ, మంగలి శ్రీను, నాప ఆంజనేయులు, చెన్నయ్య, రమేష్, బాలస్వామి, చెన్నయ్య, జంగయ్య, శ్రీశైలం, నరసింహ, మల్లేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

## విజయవంతమైన ఉచిత రక్త పరీక్షల శిబిరం



రక్త పరీక్షలు సేకరిస్తున్న ల్యాబ్ టెక్నిషియన్లు

**కల్వకుర్తి, జూలై 29 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో పట్టణానికి చెందిన శ్రీ వెంకటరమణ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత రక్త పరీక్షల శిబిరం విజయవంతమైనట్లు నిర్వాహకులు సురేష్‌గౌడ్,రుక్మొద్దిన్‌లు తెలిపారు. శిబిరంలో 100 మందికి షుగర్, కొలెస్ట్రాల్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారన్నారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్లు అనిల్,కిరణ్, ప్రణయ్,గ్రామస్తులు బల్మూరి ప్రశాంత్, నందు, సత్య నారాయణ, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూలై 29 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన చిటికెల్ శ్రీను (43) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడి కుటుంబ పరిస్థితిని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడంతో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చగా... గ్రామానికి చెందిన సిద్ది వినాయక యూత్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహయం అందించారు.కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ బృందం సభ్యులు దారమోని గణేష్, నాగరాజు, గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లయ్య, శేఖర్‌గౌడ్, శ్రీను, బాబు, సురేష్, సైదులు, పరుశరాములు, మల్లేష్, బీజేపీ శ్రీను ఉన్నారు.

## 31వ వార్డులో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగించిన కౌన్సిలర్

**గద్వాల జులై 29 ప్రభాతవార్త:** గద్వాల మున్సిపల్ పరిధిలో 31 వ వార్డులో కౌన్సిలర్ నరహరి ఆధ్వర్యంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగినది. నరహరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో లింగం బాయ్ కాలనీ, చెట్లు కొమ్మలు రోడ్లకు అడ్డంగా ఉన్నవని కౌన్సిలర్ శ్రీనివాసులు దగ్గరండి పని చేయించడం తొలగించడం జరిగినదన్నారు.



చెట్లను తొలగిస్తున్న కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు